

# నవభూమి

## తెలంగాణ

అనుబంధం

21 అక్టోబర్,2024 సోమవారం పేజీలు:10

www.epaper.navabhoomi.in


## ఆర్థిక ఇబ్బందులతో దంపతుల ఆత్మహత్య



**సిరిసిల్ల-నవభూమి:** వ్యాపారంలో నష్టం, కుటుంబకలహాలతో దంపతులు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సంగారెడ్డి జిల్లా ఝరాసంగంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. భార్యాభర్తలైన బొందిలి ప్రతాపసింగ్(60) కళావతి(50)... కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయం ముందు హోటల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కొంతకాలంగా వ్యాపారం సరిగా నడవకపోవడంతో ఇద్దరికి తరుచు గొడవలు జరుగుతుండేవి. కుటుంబసభ్యులు, బంధువులు వారికి సర్దిచెప్తుండేవారు.

ఆదివారం మరోసారి గొడవ జరగడం...మరోవైపు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కుటుంబపోషణ భారంగా మారడంతో మనస్థాపానికి గురై గ్రామంలోని తమ పొలం వద్ద పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. మరో ఘటనలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీవైనగర్‌కు చెందిన ఆడెపు సంపత్ (60) అనే చేనేత కార్మికుడు ఉపాధి లేక ఆదివారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సిరిసిల్ల వస్త్రపరిశ్రమలో సంక్షోభం కారణంగా నాలుగు నెలలుగా పని లేకుండా పోవడంతో చేతిలో చిల్లిగవ్వ లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. రోజురోజుకు కుటుంబం గడవడం కష్టమవుతోందని మనస్తాపం చెంది ఆదివారం తెల్లవారుజామున ఇంట్లో ఉరేసుకున్నాడు.





విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమర వీరులకు జోహార్లు

మీ త్యాగఫలం... నేటి ప్రశాంతతకు దర్పణం....



శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు, ఐ.పి.ఎస్
డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఆంధ్రప్రదేశ్



శ్రీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఐ.పి.ఎస్
ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, గుంటూరు జోన్



శ్రీ తుషార్ డూడి, ఐ.పి.ఎస్
సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా పోలీసు శాఖ - బాపట్ల

## రుక్మాపూర్ సైనిక్ విద్యార్థుల విజయపరంపర





**చొప్పదండి, అక్టోబర్ 20(నవభూమి):** చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు కరీంనగర్లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో విజయ సాధించి రాష్ట్ర అథ్లెటిక్స్ మీట్ కు ఎంపికయ్యారు. %బ-14, బ%-17 విభాగంలో బంగారు, రజత, కాంస్య పథకాలను కైవసం చేసుకున్నారు. కాగా పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్ లో పాల్గొనడానికి ఎంపికయ్యారు. విజేతలను పాఠశాల డైరెక్టర్ కెసి రావు అభినందించారు.

## నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే



**చొప్పదండి, అక్టోబర్ 20(నవభూమి):** మండలంలో పిఎసిఎస్, ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రుక్మాపూర్, కొలిమికుంట, చొప్పదండి, భూపాలపట్నం వెదురుగట్ట గ్రామాల్లో కేంద్రాలను ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

## చొప్పదండిలో బిఆర్ఎస్ ధర్నా, రాస్తారోకో

**చొప్పదండి, అక్టోబర్ 20(నవ భూమి):** రైతులకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ నాయకులు చొప్పదండి మండల కేంద్రంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిందని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేకుంటే ప్రజలు సరైన సమయంలో గుణపాఠం చెప్తారని చెప్పారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గాండ్ల లక్ష్మణ్, వినయ్ కుమార్, రాజశేఖర్ పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో రైతు భరోసా పట్ల

# బిఆర్ఎస్ నాయకుల నిరసనలు

- ఇచ్చిన ఆరు ఉచిత పథకాలలో ఒకే ఒక ఉచిత బస్ ప్రయాణాన్ని అమలు చేస్తున్న ప్రభుత్వం
- ఉచిత బస్ ప్రయాణాలలో పిచ్చి పిచ్చిగా కొట్టు కుంటున్న మహిళలు
- మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్
- ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి
- బిఆర్ఎస్ నాయకుడు రామిల్ల కిరణ్













**కాటారం,అక్టోబర్ 20 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ నాయకులు రైతుల తో కలిసి రైతు భరోసా పట్ల నిరసన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు మంథని నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే పుట్టా మధుకర్ ఆదేశాలతో ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన మ్యానిఫెస్టోలో ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలలో ఏదొక్కటి కూడా పూర్తిగా అమలు జరగడం లేదని, మహిళల కొరకు అమలు చేస్తున్న ఉచిత బస్ ప్రయాణాలలో మహిళలు ఎంత ఇబ్బంది పడు తున్నారో రోజూ చూస్తూనే ఉన్నారు అని,ఉచిత బస్ ప్రయాణాలలో రోజూ వందల సంఖ్యలో మహిళలు కొట్టు కోవడం సోషల్ మీడియాలో చూస్తూనే ఉన్నాం కదా అని ధ్వజమెత్తారు. 500/- రూపాయలకే గ్యాస్ అని చెప్పారు అది లేదు, రుణమాఫీ అని కొంతమందికి మాత్రమే రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నారు అసలైన రైతులకు రుణమాఫీ జరుగలేదు రైతులను మోసం చేసి ప్రభుత్వం ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడి పది నెలలు అవుతున్నా కూడా ఇచ్చిన హామీలు ప్రజలకు అందించని చేతకాని ప్రభుత్వమని ప్రజలు కోడై కూస్తున్నారని అన్నారు. అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రక్కన పెట్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,మాజీ మంత్రి కేటిఆర్,హరీష్ రావు లపై విమర్శలు చేయడం సిగ్గు చేటని అసలు ఇది ప్రభుత్వమా.. ప్రతిపక్షమా..అని హెద్దేవ చేసారు.మ్యానిఫెస్టోలో చైర్మన్ గా వ్యవహరించిన మంథని నియోజక వర్గ ఎమ్మెల్యే,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఇచ్చిన హామీలను నెరవేర్చక దొంగ హామీలతో అధికారం లోకి వచ్చి సంవత్సరం కాలం దగ్గర కానున్న క్రమం లో కూడా నేటికీ రైతులకు రైతు భరోసా అందించక పోవడానికి పూర్తి బాధ్యత మంత్రి శ్రీధర్ బాబు దే అని బిఆర్ఎస్ నాయకుడు రామిల్ల కిరణ్ ఆరోపించాడు.వరి పొలాలు కొన్ని పొట్ట దశలో, మరికొన్ని గొలుసు వంచి పంట చివరి దశలో వచ్చినప్పటికీ రైతుకు రైతు భరోసా అందడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా రైతులకు రైతు భరోసా ఇచ్చి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని లేని పక్షంలో రైతులతో కలిసి మండల కేంద్రాలలో, జిల్లా కేంద్రాలలో,రాష్ట్ర ముఖ్యమంత్రి ఆఫీస్ ముందట పెద్ద సంఖ్యలో ధర్నాలు,రాస్తా రోకో లు చేస్తామని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఊర వెంకటేశ్వర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు జక్కు శ్రావణ్ మాట్లాడుతూ చేతకాని ప్రభుత్వం చేతకాని హామీలను మ్యానిఫెస్టోలో పెట్టీ ప్రజలను మోసం చేసి గద్దె కెక్కిందని ధ్వజమెత్తారు.కాటారం మండల కేంద్రంలో ట్రాపిక్ కు అంతరాయం ఏర్పడడంతో నిరసనలకు దిగిన బిఆర్ఎస్ నాయకులను కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ తన సిబ్బందితో వచ్చి నిరసన చేస్తున్న నాయకులను పంపించేశారు.ఈ కార్యక్రమంలో కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్, రామిల్ల కిరణ్,ఊర వెంకటేశ్వర్ రావు,మందల లక్ష్మారెడ్డి, పంతకాని సడువలి,గాలి సడువలి,వంగల రాజేంద్ర చారి,ఉప్పు సంతోష్,కొండగోర్ల వెంకటస్వామి, జక్కు శ్రావణ్,తైనేని సతీష్,గంట సమ్మయ్య,జాడి శ్రీశైలం,రాజమొగిలి,రామల్ల రాజబాబు,తిరుపతి, బానయ్య,అనుమాల,రమేష్,మానేం రాజబాబు, జాగిరి మహేష్,రత్న రమేష్,చంద శ్రీను,పైదాకుల మహేందర్, రాజమొగిలి,తిరుపతి,ఆత్కురి బాలరాజు,బొడ్డు సుధాకర్,మనోహర్,అర్చన, మమత,నాగమణి పాల్గొన్నారు.

## డోలారోహరణం ఫంక్షన్లో పాల్గొన్న జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్పర్సన్

**జడ్చర్ల నవభూమి ప్రతినిధి :**జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కెంచె లింగమ్మ ఫంక్షన్ హాలు లో జరిగిన14 వార్డు కౌన్సిలర్ కోనేటి పుష్పలత నర్సింహులు మనుమరాలు డొలరోహరణ ఫంక్షన్ లో జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్, మున్సిపల్ ఇంఛార్జి చైర్పర్సన్ పాలాది సారిక రాంమోహన్, మున్సిపల్ కౌన్సిలర్స్, బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అందరూ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.



## కోటి 27లక్షల నిధులతో శంకుస్థాపన చేసిన స్థానిక ఎమ్మెల్యే డా.జి వివేక్ వెంకటస్వామి







**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి అక్టోబర్ 20 (నవభూమి):** జైపూర్ మండల కేంద్రం లోని జైపూర్, యెల్కంటి, పెగడపల్లి, గంగిపల్లి, శేట్పల్లి, కుందారం గ్రామాల్లో 1కోటి 27లక్షలతో నిధులతో సీసీ రోడ్ మరియు సైడ్ డ్రైనేజీలకు చెన్నూర్ శాసనసభ్యులు డా. జి. వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ ని మర్యాద పూర్వకముగా జైపూర్ మండల అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ఎంపీడీవో జి. సత్యనారాయణ, ఎంపీఓ శ్రీపతి బాపు రావు, ఏఈ విద్యాసాగర్, ఏఈ రాజ్ కుమార్ మరియు కాంగ్రెస్ మండల నాయకులు రిక్కుల శ్రీనివాస్ రెడ్డి , ఫయాజ్ , సత్యనారాయణ, విశ్వంబర్ రెడ్డి మరియు ఇతర నాయకులు, పంచాయతీ కార్యదర్శులు బి. ఉదయ కుమార్, ఎ. సత్యనారాయణ, డి. పావని, ఆర్. ప్రతిభ, ఎం. విష్ణువర్ధన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు చిత్ర పటానికి పాలాభిషేకం

**కాటారం,అక్టోబర్ 20 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గుండ్రాత్ పల్లి గ్రామ పంచాయతి లోని కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు,గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్ర పటానికి ఆదివారం రోజున ఉట్లపెల్లి పోచమ్మ దేవాలయం దగ్గర పాలాభిషేకం చేశారు.ప్రజల కోరిక మేరకు గుండ్రాత్ పల్లి నుండి ఉట్లపెల్లి పోచమ్మ టెంపుల్ వరకు రోడ్డు నిర్మాణం కొరకు రెండు కోట్ల నిధులు మంజూరు చేయించడం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,దేవాలయ పూజారులు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ పార్టీ రైతులకు

# ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

◆ **రైతుల కోసం రోడ్ ఎక్కిన బీఆర్ఎస్ నాయకులు**

**వీపనగండ్ల అక్టోబర్ 21 నవభూమి** వీపనగండ్ల మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో రైతుల పక్షాన రాస్తారోక, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు రైతు భరోసా ఎకరానికి రూ 15,000/- ఇస్తామని హామీ ఇచ్చి,వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన తీరుకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పిలుపు మేరకు వీపనగండ్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు రైతుల పక్షాన రాస్తారోకో నిర్వహించి,కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్నం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,, కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫ్లమైందని సందర్భంగా అన్నారు అలాగే రైతులకు ఇచ్చిన హామీలు అందే వరకు రైతుల పక్షాన ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడు, మాజీ సర్పంచ్ రామేశ్వరావు, మాజీ ఉపసర్పంచ్ కురుమయ్య, వేణుమాధవ్ రెడ్డి, ఉడుత మౌలాలి, నారాయణరెడ్డి, ఏటూర్ కురుమయ్య,రాజు రెడ్డి, ఎండి సమీర్, మీసాల శివ,





ఆ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు,మండల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### మన ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి కాదు

# 6 గ్యారంటీల ఎగవేత రేవంత్ రెడ్డి

◆ **మండల పార్టీ అధ్యక్షుడు కంబాలపల్లి పరమేష్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్**

**కల్వకుర్తి,కడ్తాల్,అక్టోబర్ 20,(నవభూమి ప్రతినిధి):-**తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నది ఎనుమల రేవంత్ రెడ్డి కాదని ఆయన ఆరు గ్యారెంటీల ఎగవేత రేవంత్ రెడ్డిఅని కడ్తాల్ మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు.అమలు కానీ అడ్డగోలు హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసి దొంగచాటున అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రజలు పడుతున్న కష్టాలను కల్లారా చూసుకుంటూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని ఆయన మండిపడ్డారు.ఆదివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇచ్చిన పిలుపుమేరకు కడ్తాల్ మండల కేంద్రంలో రైతు మహాధర్నా కార్యక్రమంలోతోపాటు రైతులతో మహాధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ సర్కారుపై నిప్పులు చెరిగారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రెండు పంటలు కాదు మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలన్న రేవంత్ ఇవాళ రాష్ట్రానికి ఆయన్నే ముఖ్యమంత్రి ఉండికూడా ఒక్క పంటకు కూడా రైతుబంధు ఇవ్వలేని దుస్థితిలో పాలనను కొనసాగిస్తున్నారని ఫైరయ్యారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఏ ఒక్క వర్గాన్ని కూడా న్యాయం చేయలేకపోతున్నాడని అన్నారు.రైతులకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కేసి గుడ్డి ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ సర్కార్ పనితీరును రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్కరు గమనిస్తున్నారని ఈ రేవంత్ సర్కార్ కి సరైన సమయంలో సరైన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్,మాజీ రైతు కోఆర్డినేటర్ వీరయ్య,సర్పంచులు లక్ష్మి నరసింహారెడ్డి,తులసి రామ్ నాయక్,హరిచంద్ నాయక్,కృష్ణయ్య,నరసింహ గౌడ్,డైరెక్టర్ వెంకటేష్,మాజీ ఎంపీటీసీలు మంజుల చంద్రమౌళి,రైతు సమితి సభ్యులు నరసింహ, నాయకులు %జన% మహేష్,మహేష్,పాండు,శ్రీను, బాబా,కృష్ణ,అంజి, సాబీర్,వెంకటేష్,జగన్యాదవ్,యాదయ్య,మహేష్,శ్రీకాంత్,ప్రశాంత్, అంజి,శ్రీశైలం,భాస్కర్, సుమన్,రాజు, సాయి,భీమన్,శ్రీను,వెంకటయ్య, ఇర్షాద్,జగన్, లక్ష్మయ్య,గోపాల్, బిక్షపతి,దేవుల,చంద్రయ్య మల్లేష్,సక్రు,





నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత:కేసు నమోదు

**కల్వకుర్తి,అక్టోబర్ 20,(నవభూమి ప్రతినిధి):-** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం ఎల్లికల్ చౌరస్తా లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని విచారించగా,సుద్ధకల్ గ్రామానికి చెందిన పుట్ట కృష్ణమూర్తి అని తెలియజేయడం జరిగిందని ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు.అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ పై కేసు నమోదు చేయడం జరిగిందనికల్వకుర్తి కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు.ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంతటి వారైనా ఇసుక అక్రమ రవాణాని ఉపేక్షించేది లేదని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.



# నేటి పాలాభిషేకం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి



**కాటారం,అక్టోబర్ 20 నవభూమి ప్రతినిధి:** మంథని,కమాన్ పూర్,కాటారం మండలాలకు నూతన రహదారులకు 25 కోట్ల రూపాయలు మంజూరు చేయించినందుకు గాను ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కు సోమవారం రోజున ఉదయం 10.30 నిమిషాలకు కాటారం మండల కేంద్రం లోని అంబేద్కర్ కూడలిలో పాలాభిషేకం చేయడం జరుగుతుంది. కావున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళా నాయకురాల్లు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ సెల్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు,ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశాడు.

# చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తొస్తున్నాయి

## స్కూటర్స్ నడపడం అంటే ఎంతో ఇష్టం

## స్కూటీ నడిపి సందడి చేసిన మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి



**మెదక్ ప్రతినిధి నవభూమి:** స్కూటర్స్ నడుపుతుంటే చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తొస్తున్నాయని చిన్నప్పటి నుంచి తనకుస్కూటి ఎంతో ఇష్టమని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. దీపావళి పండుగను పురస్కరించుకుని ఆదివారం పట్టణంలో న్యూ వాసు మోటార్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హీరో ద్విచక్ర వాహన మేళాను మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ప్రారంభించి స్కూటీ నడిపి సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా ప్రతి బైక్ పై రూ. 10 వేలు తగ్గించిందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అంతకు ముందు మున్సిపల్ చైర్మన్ చంద్ర పాల్ బైక్ మేళాకు జ్యోతి ప్రజ్వలన చేశారు.షోరూం నిర్వాహకులు బండ నరేందర్, మాజీ జడ్పీఉపాధ్యక్షురాలు లావణ్య రెడ్డి, మాజీ ఏయం సి చైర్మన్ బట్టి జగపతి,పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, కో కన్వీనర్లు కృష్ణ గౌడ్, లింగారెడ్డి, జుబేర్ అహ్మద్, కౌన్సిలర్లు జయరాజ్, సుంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మురుడేశ్వర రైలును షాద్ నగర్‌లో ఆపండి



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :**హైదరాబాదులోని కాచిగూడ నుంచి కర్ణాటకలో గల మురుడేశ్వర్ కు ప్రతి మంగళవారం, శుక్రవారం రైలు నడపబడుచున్నది. షాద్ నగర్ మీదుగా వెళ్లే ఈ రైలును షాద్ నగర్ రైల్వే స్టేషన్లో ఆపవలసిందిగా మళనాడు అసోసియేషన్ సభ్యులు పురపాలికలోని 24 వ వార్డు కౌన్సిలర్ రెటికల్ నందీశ్వర్ సహకారంతో కేంద్ర రైల్వే బోర్డు సభ్యుడు డాక్టర్ చంద్రశేఖర్ కు వినతి పత్రం అందించారు. ఇక్కడి నుంచి అయ్యప్ప స్వామి వద్దకు వెళ్లే భక్తులకు, కర్ణాటక, తమిళనాడు ప్రాంతాలలో ఉన్న పుణ్యక్షేత్రాలు సందర్శించే భక్తులకు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగులకు, కార్మికులకు ఇది ఎంతో సౌలభ్యంగా ఉంటుందని వారు వివరించారు. దయచేసి ఇక్కడ కాచిగూడ- మురుడేశ్వర్ మధ్య ప్రయాణం చేసే రైలును ఆపగలరని ఈ సందర్భంగా కోరారు.మళ నాడు అసోసియేషన్, షాద్ నగర్ అధ్యక్షుడు సీమ కుట్టి, కార్యదర్శి జాన్ జాకబ్, చైర్మన్ రజన్ అబ్రహం,రవి నాయర్, జగదీష్, శశి నందన్, కుషన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


# కంకర్ టిప్పర్ల దౌర్జన్యాన్ని అరికట్టాలి

- మొబైల్ చెక్పోస్టులు ఏర్పాటు చేసి టిప్పర్ ఆగడాలు అరికట్టాలని ప్రజల విజ్ఞప్తులు
- ఓవర్ లోడింగ్ వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్న అంటూ హెచ్చరిక
- అయినా కూడా స్పందించని మైనింగ్, ఆర్టీఏ అధికారులు
- ఓవర్ లోడ్ టిప్పర్‌ను ఆపి మందలించిన ఎమ్మెల్యే
- కోట్లల్లో పన్ను ఎగవేత












**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** రోజురోజుకు పెట్రేగిపోతున్న కంకర్ టిప్పర్ల దౌర్జన్యాలను అరికట్టాలని, ప్రభుత్వానికి భారీగా పన్ను ఎగవేత చేస్తున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మహబూబ్నగర్ జిల్లా బాలానగర్ మండలంలోని అప్పాజీపల్లి, ఉమ్మడి బోడజనంపేట గ్రామ పంచాయతీలలో గత పది సంవత్సరాల క్రితమే ఆరు కంకర పరిశ్రమలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ పరిశ్రమలకు ప్రతిరోజు 150 నుండి 200 వరకు కు పైగా టిప్పర్ల కంకర, రోబో సాండ్, డస్ట్ ఇతర ప్రాంతాలకు తరలిస్తుంటారు. ఈ క్రమంలో కంకర పరిశ్రమ యజమానులు టిప్పర్ వాహనాల యజమానులు కుమ్మక్కై అత్యధికంగా కంకరలోడును నింపుకొని షాద్నగర్, శంషాబాద్, హైదరాబాద్, జడ్చర్ల, మహబూబ్నగర్ తదితర ప్రాంతాలకు తరలిస్తుంటారు. దీంతో రోడ్లు గుంతల మయంగా మారుతున్నాయి. రోడ్లు గుంత గుంతల మయంగా మారడానికి ప్రధాన కారణం పరిమితికి మించి కంకర నింపుకొని టిప్పర్లు ప్రయాణం చేయడమే ప్రధాన కారణం. అయితే ఈ క్రమంలో ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీ, వేబిల్లులు పూర్తిగా ఎగవేస్తున్నారు. ఉదాహరణకు 100 టిప్పర్ల కంకరను తరలిస్తే కేవలం పది టిప్పర్లకే, అది కూడా కేవలం 12 టిప్పర్ల టన్నుల వరకే వే బిల్లులు, రాయల్టీలు చెల్లిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. మిగతా మొత్తం జీరో దందాగా కొనసాగుతుందని పలువురు బాహాటంగానే ఆరోపిస్తున్నారు.ఎమ్మెల్యే మందలించినా మారని తీరు..! ఓవర్ లోడ్ కంకర తరలింపు ద్వారా నాన్న మీనా రోడ్లు దెబ్బతింటున్నాయి అంటూ ఇటీవల స్థానిక శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఓ టిప్పర్ ను ఆపి మందలించారు. బాలనగర్ మండల కేంద్రం నుంచి చిన్నరేవెల్లి, పెద్దరే వెళ్లి, తిరుమలగిరి మీదుగా జడ్చర్ల వరకు 56 కోట్ల రూపాయలతో డబుల్ బీటీ రోడ్డు మంజూరు చేయించారు. ఇటీవల పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. అయితే ఈ కంకర టిప్పర్ల వలన రోడ్డు ఎంత నాణ్యతగా వేసినప్పటికీ గుంతల మయంగా మారుతుంది. సంబంధిత జిల్లా మైనింగ్ అధికారులు, ఆర్టిఐ అధికారులు మొక్కుబడిగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. నెలసరి మామూళ్లకు అలవాటు పడ్డారని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. మొబైల్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి ఈ అక్రమ రవాణా దందాను పూర్తిగా అరికట్టాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల డిమాండ్ మేరకు స్థానిక ఎమ్మెల్యే ఒక టిప్పర్ ను ఆపి మందలించారు. కోట్ల రూపాయలతో రోడ్లు నిర్మిస్తుంటే ఓవర్ రోడ్లతో ఓవర్ లోడ్లతో టిప్పర్ వాహనాలను నడుపుతూ రోడ్లను గుంతల మయంగా చేస్తే ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పద్ధతి మార్చుకోవాలని, లేనిచో కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అయినప్పటికీ రెండో రోజు నుంచి యధావిధిగా ఓవర్ లోడ్ టిప్పర్ వాహనాలు ఏదేచ్ఛగా రాకపోకలు కొనసాగిస్తున్నాయి. ఈ అక్రమ వ్యవహారం వలన ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం సుమారు ఐదు కోట్ల వరకు రాయల్టీ, వే బిల్లుల రూపంలో పన్నులు ఎగవేస్తున్నారు. ప్రశ్నించే నాథుడే లేకపోవడంతో వారు ఆడిందే ఆటగా.. ఆడిందే పాటగా మారింది. అక్రమ దందాను అరికట్టాలంటే స్థానిక పోలీస్ యంత్రాంగానికి రెవెన్యూ యంత్రంగానికి జరిమానాలు విధించే అధికారం ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అన్నిటికంటే ప్రధానంగా మొబైల్ చెక్ పోస్ట్ ఏర్పాటుచేసి టిప్పర్ల ఆగడాలు అరికట్టాలని ప్రజలు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నారు.

## సిపిఎం పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో

# పలువురికి సన్మానం

**వీపనగండ్ల, అక్టోబర్ 21నవభూమి** వీపనగండ్ల మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం వివిధ రంగాల్లో ప్రతిభ కనపర్చిన పలువురికి సన్మానించారు. ఇటీవల ప్రకటించిన 2024 ఉపాధ్యాయ ఫలితాలలో ప్రతిభ కనబరిచి హిందీ ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం సాధించిన రాధ ను సన్మానించారు. అదేవిధంగా నీట్ పరీక్ష ఫలితాలలో ఎంబీబీఎస్ సీట్ సాధించిన గోపి మాధవి దంపతుల కుమార్తె అఖిల ను శాలువ తో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,,వీపనగండ్ల గ్రామం నుండి నలుగురు విద్యార్థులు ఎంబిబిఎస్ సీటు సాధించడం సంతోషంగా ఉంది అని అన్నారు. మెడిసిన్ విద్యను విజయవంతంగా పూర్తి చేసుకుని పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని అప్పుడే తల్లిదండ్రుల మరియు గ్రామం రుణం తీర్చుకున్న వాళ్ళు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో దయ్యపు మురళి, ఆశన్న, నక్క ఈశ్వర్, రామకృష్ణ, ఆది, వెంకటేశ్వర్లు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## బుద్దుని మార్గంతోనే సుఖమయం జీవనం



**కాటారం,అక్టోబర్ 20 నవభూమి ప్రతినిధి:**బుద్దుని మార్గంతోనే ప్రతి ఒక్కరి జీవనంలో సుఖమయ జీవితం దొరుకుతుందని, వర్శవాస్ కార్యక్రమాలతో అంబేద్కర్ మార్గంలో ప్రశ్నించే తత్వం లభిస్తుందని భారతీయ బౌద్ద మహా సభ జిల్లా అధ్యక్షులు మహా ప్రబ్ అశోక్ మహుల్కార్ అన్నారు.ఖమన గ్రామంలో ఆదివారం నిర్వహించిన 10వ వర్సవాస్ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ జీవిత చరిత్రను అశాడ పౌర్ణిమ నుండి అశ్విని పౌర్ణిమ వరకు 3 నెలల పాటు జరిగిన గ్రంథ పఠనం కార్యక్రమం కొనసాగిందని అన్నారు.ఇలా జిల్లా మొత్తంలో బుద్ధుడు,అంబేద్కర్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని బుద్దుని కార్యక్రమాలు జరగడం శాంతి మార్గాన్ని నిదర్శనమని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొని భారతీయ బౌద్ద మహా సభ జిల్లా నాయకులు శ్యామ్ రావు దుర్గం,ఉపా అధ్యక్షులు,తుకారాం , వినీష్ ఉప్రే, కోశాధికారి తిరుపతి దుర్గం,వాంకిడి అంబేద్కర్ సంఘం నాయకులు,విజయ్ ఉప్రే,విలాస్ కొబ్రగడె,సందీప్ దుర్గం,సంతోష్ జాడే,బౌద్ద ఉపాసక్ కిషన్ కొబ్రాగడే,,లు వర్శశాస్ కార్యక్రమం పై మాట్లాడారు.అనంతరం బుద్దుని కీర్తనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.

## అకాల వర్షం - అపార నష్టం





**కాటారం,అక్టోబర్ 20 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం లోని పలు గ్రామాలలో శనివారం సాయంత్రం బలమైన ఈదురు గాలులతో వర్షం రావడంతో వరి పంట,పత్తి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది.చివరి దశలో కోతకు వచ్చిన వరి పంట ఈదురు గాలులకు మొత్తం నేలమట్టమైంది. బలమైన ఈదురు గాలులతో వర్షం కురవడంతో పత్తి చెట్ల కొమ్మలు విరిగిపోయాయి.దీనితో రైతులు చేతికి అందిన పంటను నష్ట పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే నష్ట పోయినా రైతులను సర్వే చేయించి రైతులకు నష్ట పరిహారం అందేలా చూడాలని,రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఎద్దిడిచిన సేద్యం..

# రైతు ఏడ్చిన రాజ్యం

- కాంగ్రెస్ సర్కారుపై మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ధ్వజం
- రైతు సమస్యలను గాలికి వదిలేసారంటూ విమర్శలు
- మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రైతు భరోసా ఎత్తివేతకు నిరసనగా ధర్నా




**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** ఎద్దును విడిచిన సేద్యం... రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పటికీ బాగుపడవు.. ప్రస్తుతం కాంగ్రెస్ పాలన అలాగే ఉంది. బీఆర్ఎస్ సర్కార్ రైతుల కోసం చేపట్టిన పథకాలన్నింటినీ కాంగ్రెస్ ఒక్కొక్కటిగా రద్దు చేస్తుంది. రైతు భరోసా ఎత్తివేత కూడా ఇందులో భాగమే.. అంటూ షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ధ్వజమెత్తారు. షాద్ నగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు రైతు భరోసా ఎత్తివేతను నిరసిస్తూ ఆయన ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు భీమా, చెరువుల ప్రక్షాళన లాంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందన్నారు. కానీ అధికారంలోకి వస్తూనే రైతు భరోసాను ఎత్తివేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా పథకాలను కూడా నీరుగారిచే ప్రయత్నం చేస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వం 420 హామీలు ఇచ్చిందని, ఇప్పటిదాకా ఒక్క హామీని కూడా నెరవేర్చలేకపోయిందని స్పష్టం చేశారు. అటు రైతులను మోసం చేస్తూ, ఇటు సామాన్య ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తూ ప్రభుత్వం అందరిని కష్టాల వైపు నడిపిస్తుంది పేర్కొన్నారు. మూసి ప్రక్షాళన పేరిట ప్రస్తుతం మరో రాజకీయానికి కాంగ్రెస్ తెరలేపిందని అన్నారు. ఎంతో కష్టపడి ఉద్యమాలు చేసి తెలంగాణ సాధించుకుందామని, తెలంగాణ ప్రజలకు కష్టం వస్తే భారాస చూస్తూ ఊరుకోదని అన్నారు. రైతు భరోసా తిరిగి పునరుద్ధ రించేదాకా తమ పోరాటం కొనసాగుతుంద న్నారు. ప్రజా పోరాటాలు తమకు కొత్త కాదని, ప్రభుత్వం తలవంచి అనుకున్న లక్ష్యాలను ప్రజల కోసం సాధిస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## దగాకోరు సర్కారుతో

# రైతన్నకు దక్కని భరోసా..!

- రైతు భరోసనిధులు పడే వరకు బీఆర్ఎస్ పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేస్తుందని హెచ్చరిక
- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌లతో కలిసి రైతు భరోసా దీక్షకు శ్రీకారం
- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** అన్నదాతల సంక్షేమం కోసం బీ ఆర్ ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు భరోసాను అమలు చేయడంలో దగాకోరు కాంగ్రెస్ సర్కారు పూర్తిగా విఫలమైందని, రైతన్నకు భరోసా కల్పించని కాంగ్రెస్ సర్కార్ వెంటనే గద్దె దిగాలని మహబూబ్నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదురుగా షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు భరోసా నిరసన దీక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతు భరోసాను ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రైతుల ఉసురు తప్పక తగులుతుందని ఎద్దేవా చేశారు. దేవుళ్ళ మీద ఓట్లు వేసి ఓట్లు అడిగిన సీఎం రేవంత్ రెడ్డికి రైతు రుణమాఫీపై ద్యాస లేదని,దేవుళ్లపై ఒట్టు వేస్తే దేవుళ్లే భయపడుతున్నారని విమర్శించారు. ఇంత దివాలకోరు, దగాకోరు ప్రభుత్వాని ఎక్కడా చూడలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం పచ్చ అబద్ధాలు చెబుతూ, ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. రైతు రుణమాఫీ నేటికి అమలు కాలేదని, గ్రామాలలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. స్వయంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వరరావు రైతు భరోసాను అమలు చేయలేమని చెప్పడం సిగ్గుచేటని ఘాటు వ్యాఖ్యలు చేశారు. రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడో మర్చిపోయిందని, రైతు పరిస్థితి నాటి ఉమ్మడి రాష్ట్రాన్ని తలపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడిప్పుడే రైతులకు ప్రభుత్వ పనితీరు తెలుస్తుందని, అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందనే పచ్చి నిజం రైతు భరోసా పై సంబంధిత మంత్రి చేసిన వ్యాఖ్యలే నిదర్శనమని దుయ్యబట్టారు. రైతు శ్రేయస్సుపై కనీస జ్ఞానం లేకుంటే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. రైతును విస్మరించిన ఏ ప్రభుత్వం కూడా బాగుపడ్డట్లు చరిత్రలో లేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా, రైతులను ప్రజలను, మోసం చేసేందుకు ప్రయత్నించిన బీఆర్ఎస్ పార్టీ తక్షణమే స్పందించి ప్రజలకు అండగా ఉంటుందని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అంతకుముందు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు.



## రైతులను మోసం చేసిన కాంగ్రెస్

### ఎమ్మెల్యే కోవలక్ష్మి



**ఆసిఫాబాద్.నవభూమి** మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. రైతు భరోసా ఇవ్వాలని ఆదివారం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు. రైతులతో కలసి రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలో ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం అరకొరగా రుణా మాఫీ చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. వ్యవసాయ పెట్టుబడి సాయంగా ఎకరానికి 15 వేలు రైతు భరోసా ఇస్తామని చెప్పి..మంత్రిలు. సీఎం తలో మాట మాట్లాడుతు న్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని. లేకుంటే భవిష్యత్తులో ప్రజలే గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

## ఆకారపు ఉపేంద్ర అంతిమయాత్రలో పాల్గొన్న మండల నాయకులు



**రాయపర్తి-నవభూమి:** మండలం కొత్తూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకారపు సాయిలు భార్య ఆకారపు ఉపేంద్ర ఈ రోజు అనారోగ్యంతో మరణించగా, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు...వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, అంతిమ యాత్రలో పాల్గొని, కుటుంబ సభ్యులను పరామర్శించిన.రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి, పార్టీ ముఖ్య నాయకులు చిప్ప శ్రీను, ఆకారపు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ వర్ధంతి వేడుకలు

**జన్నారం, నవభూమి :-**మండల కేంద్రంలోఆదివారం కీర్తిశేషులు మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ జన్మదిన వేడుక ఘనంగా జరిపారు ఆసుపత్రిలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో రోగులకు పళ్ళ పంపిణీ చేయడం చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉండే వ్యక్తి రమేష్ రాథోడ్ అని ఈ ప్రాంత ప్రజలు ఆయనను ఎన్నటికీ మరువరని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొంతంశంకరయ్య, ప్రధాన కార్యదర్శి బుర్ర గడ్డ జగన్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు బెడద గోపాల్, ఉపాధ్యక్షులు అల్లం సురేష్,ఎస్సీ మోర్చా అధ్యక్షులు సామల లక్ష్మీరాజ్యం, యువత అధ్యక్షుడు ములుగు ప్రవీణ్, మాజీ మండల అధ్యక్షుడు వీరాచారి, జిల్లాయువ నాయకుడు పవన్, బూత్ అధ్యక్షుడు సంతోష్, అప్పల జలపతి, ముదేళ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు భరోసా ఖతం..

# కాంగ్రెస్‌పై భరోసా ఖతం

- రేవంత్ పాలనపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ధ్వజం
- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అధ్యక్షతన ధర్నా
- ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సమీపంలోనే ధర్నాకు దిగిన బీఆర్ఎస్ నేతలు
- భారీ స్థాయిలో పోలీసు బందోబస్తు




**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** ఎన్నికలకు ముందు రూపాయలు 15వేలు రైతు భరోసా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ ప్రస్తుతం చేతులు ఎత్తడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతులకు భరోసా పోయిందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు పాత జాతీయ రహదారి పక్కన రైతు భరోసా ఎత్తివేత పై ఆదివారం ధర్నా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఈ ఆందోళన కార్యక్రమం ఉండడంతో పోలీసులు పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్ముకొని రైతు భరోసా కోసం ఎదురుచూస్తూ రైతులు అప్పులు చేసి ఆగమయ్యారని విమర్శించారు. ఒక భవిష్యత్తులోనూ రైతు భరోసా ఉండదని సంబంధిత శాఖ మంత్రి చెప్పగానే చెప్పారని చురక వేశారు. తెలంగాణ వస్తే భూముల ధరలు పడిపోతాయని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలు చేసిందని, కానీ తెలంగాణ వచ్చాక భూముల విలువలు కోట్లు పెరిగాయని, గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి పథంలో దూసుకుపోయాయని వెల్లడించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పరిస్థితి నానాటికి దిగజారుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం పూర్వస్థితికి చేరుతుందని పేర్కొన్నారు. ఏవేవో కొత్త ఆశలతో గత ఎన్నికలలో గత ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించాలని, ఆశలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆవిరి చేసిందని అన్నారు. రైతులను ఆదుకున్న బీఆర్ఎస్ సర్కారు దళిత బంధు ద్వారా దళితులను కూడా ఆదుకునేందుకు ప్రయత్నం చేసిందని, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆ పనిని విజయవంతంగా పూర్తి చేయలేకపోయామని ఇది తమ ఓటమికి కారణమైందని పేర్కొన్నారు. ఇకపై ప్రజా పోరాటాల ద్వారా నిత్యం ప్రజల్లో ఉండి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. దేవుళ్లను భయపెడుతున్నాడు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలు దేవుళ్ళను సైతం భయపెట్టేలా ఉన్నాయని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ధర్నా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు నుంచి ఇప్పటిదాకా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో హామీలు ఇచ్చారని కానీ వాటిలో ఒకటి కూడా అమలులోకి రావడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పిచ్చి చేష్టల వల్ల గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా రైతుల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. ప్రస్తుతం తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాన్ని తలపిస్తుందని ధ్వజమెత్తారు. ప్రభుత్వం రైతు భరోసా ను తిరిగి ఇచ్చేదాకా తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. పురపాలక చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ ఎమ్మెస్ నటరాజన్, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, వెంకట్ రెడ్డి, భీష్వ రామకృష్ణ, లక్ష్మీనరసింహారెడ్డి, ఆకుల శ్రీశైలం, కోస్గి శ్రీనివాస్, విటల్, మొహమ్మద్ ఎజాజ్ (అడ్డు), పిల్లి శేఖర్, రవి యాదవ్, మామిడిపల్లి, మాజీ ఎంపిటిసి రవీందర్ హన్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మహారాజ్‌కి ప్రత్యేక పూజలు చేసిన

# మున్సిపల్ చైర్మన్

- మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర కోశాధికారి శ్రీ బండారి రమేష్
- మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో అశ్వియుజ మాసం సంకష్టహర చతుర్థి వేడుకలు

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం 20వ వార్డు వినాయక గంజ్ లోని గణేష్ దేవాలయం లో పట్టణానికి చెందిన మెయిన్ రోడ్డు సాయిమిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం అశ్వియుజ మాస సంకష్ట హర చతుర్థి పూజలు చేసినారు. ఇట్టి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ చైర్మన్ కొందూటి నరేందర్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కోశాధికారి శ్రీ బండారి రమేష్ పాల్గొని అశ్వియుజ మాసం సంకష్టహర చతుర్థి పూజలు గణనాథుడికి, శివుడికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మలగారి సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి దంపతులు, గజవాడ నర్సింలు, అంతటి శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్, ఆలయ ట్రస్ట్ సభ్యులు ఓం ప్రకాష్, మహావీర్, సురేందర్, సుదీప్ దంపతులు,షుగన్ చందు దంపతులు, పి గోపాల్, కత్తి శేకరప్ప,ఆలయ పూజారి రాజన్ పండిత్ శుక్లా, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌ను భూస్థాపితం చేస్తాం

- షాద్ నగర్ కాంగ్రెస్ నేతల హెచ్చరిక
- వాస్తవం తెలుసుకోలేని "సన్నాసి" అంటూ ఘాటు విమర్శలు
- పదేళ్ల అభివృద్ధి ప్రజలందరికీ తెలిసే.. బీఆర్ఎస్‌లో ఓడించారని హితవు

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** గత పదేళ్లలో రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేసి ఇచ్చిన హామీలకు కట్టుబడకుండా గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో ఘోర ఓటమి చవిచూసిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై అవాకులు చవాకులు మాట్లాడడం హాస్యాస్పదమని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విమర్శించారు. ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ పీ రఘు, పార్లమెంటరీ నాయకులు కే పురుషోత్తం రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంద్రాతి బాలరాజు గౌడ్, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సీనియర్ నేత మల్లేష్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడిన మాటలు చూస్తుంటే నవ్వొస్తుందని అన్నారు. గత పది సంవత్సరాలలో ప్రజలకు ఇచ్చిన హామీలను బేఖాతరు చేస్తూ ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసిన నాయకులు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు 10 నెలలు అధికారం లేక అధికార వ్యామోహంతో పిచ్చి కూతలు కూస్తున్నారని విమర్శించారు. దాదాపు 150 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలోని కొందుర్గు మండలం కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో నిర్మించేందుకు శంకుస్థాపన చేశారని అన్నారు. అతి తక్కువ కాలంలో నియోజకవర్గంలో భారీ స్థాయిలో




అభివృద్ధి సంక్షేమ పనులు చేపడుతుండడం గొప్ప విషయం అని అన్నారు. ఇవి ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం తగదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం చదువుకునే సమయం కూడా లేదని ఎమ్మెల్సీ విమర్శలు చేయడం పట్ల ఘాటుగా స్పందించారు. వర్షం పడుతున్న సమయంలో ప్రజలకు ఇతరులకు ఇబ్బంది కలగకుండా తర్వాత చదువుకొని వాటిని పరిశీలిస్తానని చెప్పడం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి అర్థం కాలేదా? అని ప్రశ్నించారు. వాస్తవం తెలుసుకోలేని "సన్నాసి" అంటూ ఘాటు విమర్శలను రఘు చేశారు. టిఆర్ఎస్ పాలనలో ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడకుండా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అసెంబ్లీలో కళ్ళు మూసుకొని పడుకున్నారా అని ఎద్దేవా చేశారు. అదేవిధంగా లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు నిర్మాణంలో నియోజకవర్గ ప్రజలకు మోసం చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ లకు గత ఎన్నికల్లో ప్రజలు ఈ నియోజకవర్గంలో తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఎవరి జీవితాలు ఏంటో తమకు తెలుసని 420లు, భూముల దొంగలు కూడా కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడుతున్నారని ఘాటుగా విమర్శించారు. బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ అంజయ్య యాదవ్ నవీన్ రెడ్డి తదితల విమర్శలను తిప్పికొట్టేందుకు ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీపై అవాకులు చవాకులు మాట్లాడితే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. రైతు భరోసాను ప్రభుత్వం భవిష్యత్తులో తప్పకుండా ఇస్తుందని టిఆర్ఎస్ నాయకుల కలబొల్లి మాటలను విమర్శలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు శాంతియుతంగా సమస్యలు చెప్పేందుకు ఏర్పాటుచేసిన ధర్నా చౌక్ ను ఎత్తేసిన దరిద్రమైన ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఈనాడు ధర్నాలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు.

# యాదవుల ప్రత్యేక సదర్ సమ్మేళనం

- మాజీ ఎంపీ మందాడి అంజన్ కుమార్ యాదవ్ అధ్యక్షతన
- 27న జరగబోయే సదర్ ఉత్సవాలను విజయవంతం చేయాలని డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ పిలుపు

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి అక్టోబర్ 20 (నవభూమి):** తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ హైదరాబాద్ ఎమ్మెల్యే కోటర్స్ లో మర్యాదపూర్వకంగా మాజీ ఎంపీ మందాడి అంజన్ కుమార్ యాదవ్ ని రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ని కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది అనంత డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ మాజీ ఎంపీ మందాడి అంజన్ కుమార్ యాదవ్ అధ్యక్షతన జరగబోయే యాదవుల ప్రత్యేక సదర్ ఉత్సవాలు ఈనెల 27న ఎన్టీఆర్ స్టేడియంలో నియర్ ఇంద్ర పార్క్ దగ్గరలో జరగబోయే సదర్ ఉత్సవాల్లో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తేజస్విని యాదవ్, యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని మాజీ ఎంపీ మందాడి అంజన్ కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సదర్ సమ్మేళనం రాష్ట్రవ్యాప్తంగా అన్ని గొల్ల కురుమ సంఘంల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి సదర్ సదరుత్సవాలని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ రైతు హక్కుల సాధన సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కట్కూరి ప్రకాష్ రెడ్డి గారు పాల్గొన్నారు.





# రైతు వ్యతిరేకి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కల్వకుర్తిలో నిరసన కార్యక్రమం





**కల్వకుర్తి,అక్టోబర్ 20,(నవభూమి ప్రతినిధి):**-కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు(రైతు భరోసా)ఎకరానికి 7500 చొప్పున రెండు పంటలకు(రబీ, ఖరీఫ్) గాను 15,000/- వేల రూపాయలను వెంటనే విడుదల చేసి రైతులకు న్యాయం చేయాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకుకల్వకుర్తి పట్టణంలోనీ మహబూబ్నగర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం,పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్,సీనియర్ నాయకులు పుల్లారెడ్డి, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్య ప్రకాష్, వైస్ చైర్మన్ షాహిద్,బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కృష్ణారెడ్డి డొక్క లింగం, దారమోని గణేష్, కిషోర్ , వాహెద్, మనోహర్ రెడ్డి, సైదులు, రాజు తదిరులు పాల్గొన్నారు.

# మార్చాల గ్రామంలో సమత నాలెడ్జ్ సెంటర్ ప్రారంభం

### సమత నాలెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించిన డిఆర్డిఓ రిటైర్డ్,సైంటిస్టులు గుడిసె రాజేశ్వరరావు,సాయిబాబు

**కల్వకుర్తి,అక్టోబర్ 20,(నవభూమి ప్రతినిధి):**-కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో నిరుపేద విద్యార్థిని విద్యార్థుల సౌకర్యం కోసం సమత నాలెడ్జ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు,విద్యార్థులకు ప్రోత్సాహం ఇవ్వాలని నిరుపేద విద్యార్థులకు మంచి సౌకర్యాలతో కంప్యూటర్ నెట్ సౌకర్యలతో పాటు యువకులకు యువకుల పోటీ పరీక్షలకు కావాల్సిన పుస్తకాలను ఏర్పాటు చేశామని,మార్చాల గ్రామంలో మొట్ట మొదటిసారిగా సమతా నాలెడ్జ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు మన కోసం కిషోర్ కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డిఆర్డిఓ రిటైర్డ్ సైంటిస్టు గుడిసె రాజేశ్వరరావు, ప్రజాశక్తి మాజీ ఎడిటర్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం కన్వీనర్ వినయ్ కుమార్,డిఆర్డిఓ మాజీ సైంటిస్ట్ సాయిబాబు,మాజీ సర్పంచ్ వట్టేపు కృష్ణయ్య,రిటైర్డ్ హెచ్ఎం రామకృష్ణారెడ్డి, సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు,సందీప్ కుమార్,టి లక్ష్మారెడ్డి,శ్రీశైలం యాదవ్,కంకల రామకృష్ణ,ఖాజా పాషా,ఆంజనేయులు అంజారెడ్డి ,జమాలుద్దీన్, శ్రీశైలం ,రాములు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.





## నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న యువనేత



**రాజాపూర్ నవభూమి ప్రతినిధి :** రాజాపూర్ మండల్ చోక్కంపేట్ గ్రామానికి చెందిన మహమ్మద్ జహంగీర్ నూతన గృహప్రవేశ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం ఈ మేరకు స్థానికులతో కలిసి ఆయన కార్యక్రమంలో పాల్గొని జహంగీర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాఘవేందర్ నాయక్ ఎంగేజ్మెంట్‌లో పాల్గొన్న అభిమన్యురెడ్డి



**రాజాపూర్ నవభూమి ప్రతినిధి :** రాజాపూర్ మండలంలోని సింగమ్మగూడా తండాకు చెందిన సభవాట్ రాఘవేందర్ నాయక్ ఎంగేజ్మెంట్ శంషాబాద్ పద్మావతి గార్డెన్స్ లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి హాజరైనారు. కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా డేగావత్ సేవ్యనాయక్ కుమారుడి జన్మదిన వేడుకలు

### హాజరైన యువనేత అభిమన్యురెడ్డి

**రాజాపూర్ నవభూమి ప్రతినిధి :** రాజాపూర్ మండల్ రాఘవపూర్ గ్రామ పంచాయతీలోని హన్మండ్ల తండాలో డేగావత్ సేవ్యనాయక్ కుమారుడు రాధక్రిష్ మొదటి పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి హాజరై చిన్నారి బాబుని ఆశీర్వదించి నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని ఆశీర్వదించారు. అభిమన్యు రెడ్డితో పాటు ఉమ్మడి మాజీ సర్పంచ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యూత్ వింగ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చదువు, క్రీడలే మనిషి

# సార్ధకతకు పునాదులు

- ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్
- యువనేత నందారం అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ గ్రాండ్ సక్సెస్
- టోర్నమెంటులో విజేతగా నిలిచిన షాద్ గర్ గల్లి "టీం"
- రన్నర్ జట్టుగా షాద్‌నగర్ రాయల్స్







**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** నేటి ఆధునిక కాలంలో ప్రతి మనిషికి చదువు, క్రీడలు ఎంతో కీలకమని, మనిషి సార్ధకతకు పునాదులు వేస్తాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, స్థానిక మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ లు అన్నారు. గత 16 రోజులుగా స్థానిక యువ నేత నదారం అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. 76 క్రికెట్ జట్లు ఈ పోటీలో తలపడ్డాయి. ఇందులో చివరగా షాద్ నగర్ గల్లీ టీం విజేతగా నిలిచి 50వేల నగదును అందుకోగా రన్నర షాద్ నగర్ రాయల్స్ టీం 30 వేల నగదును దక్కించుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజన్, సీనియర్ నేత తాంద్ర వెంకట్ రెడ్డి, యువ నాయకులు మహమ్మద్ ఎజాజ్ (అడ్డు) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ లు మాట్లాడుతూ.. యువతలో కసి పట్టుదల ఉండాలని, అనుకున్న లక్ష్యం వైపు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నేటి సమాజంలో డ్రగ్స్ మత్తు పదార్థాలు మద్యం అదేవిధంగా ఇంటర్నెట్ సెల్ ఫోన్లు వ్యామోహంలో పడి తమ విలువైన జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. ఒక లక్షా నీకు నిర్దేశించుకుని దాని పట్ల అంకితభావంతో పనిచేయాలని అన్నారు. టోర్నమెంట్ నిర్వాహకుడు యువనేత నాంధారం అశోక్ యాదవ్ మాట్లాడుతూ.. యువత చెడు మార్గంలో వెళ్లకుండా ఒకవైపు చదువులు మరోవైపు క్రీడల్లో రాణించాలని కోరారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు రాష్ట్రస్థాయిలో అదేవిధంగా జాతీయస్థాయిలో ఆడే విధంగా లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తనకు చేతనైన సహాయాన్ని యువతకు అందిస్తానని అన్నారు. ఎవరైనా ఆర్థిక పరిస్థితులు బాగా లేకుండా మంచి ప్రతిభశాలి అయి ఉంటే వారికి తనవంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అది జాతీయ జట్టైనా లేక రాష్ట్రీయ జట్టు అయిన పర్వాలేదు యువతలో ప్రతిభ ఉంటే చాలు వారిని అన్ని విధాల ఆదుకుంటానని అశోక్ యాదవ్ పిలుపునిచ్చారు. గత 16 రోజులు ఎన్నో ప్రయాసలకు ఓర్చి టోర్నమెంటును చక్కగా నిర్వహించిన ఆర్గనైజర్స్ మున్న, మతిన్, శివలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పలువురు ఆహ్వానితులు అశోక్ యాదవ్ తదితర నిర్వాహకులను భారీ గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నరేందర్ వైస్ చైర్మన్ నటరాజన్ వెంకట్ రెడ్డి పాండురంగారెడ్డి మహేష్ మాల చెరుకు శివ పేపర్ శివ పవన్ షబ్బీర్లాల తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా తిరిగి పునరుద్ధరించేదాకా పోరాటం కొనసాగుతుంది

- బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్

**జడ్చర్ల నవభూమి ప్రతినిధి :** రైతు భరోసాను తిరిగి అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విఫలమైందని, బీఆర్ఎస్ సర్కార్ రైతుల కోసం చేపట్టిన పథకాలన్నింటినీ కాంగ్రెస్ ఒక్కొక్కటిగా రద్దు చేస్తుందని, రైతు భరోసా ఎత్తివేత కూడా ఇందులో భాగమేనని బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్ ఎద్దేవా చేశారు. రైతు భరోసా ఎత్తివేతను నిరసిస్తూ ఆయన మాట్లాడారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు భీమా, చెరువుల ప్రక్షాళన లాంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందన్నారు. కానీ అధికారంలోకి వస్తూనే రైతు భరోసాను ఎత్తివేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా పథకాలను కూడా నీరుగారిచే ప్రయత్నం చేస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వం 420 హామీలు ఇచ్చిందని, ఇప్పటిదాకా ఒక్క హామీని కూడా నెరవేర్చలేకపోయిందని స్పష్టం చేశారు. అటు రైతులను మోసం చేస్తూ, ఇటు సామాన్య ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తూ ప్రభుత్వం అందరిని కష్టాల వైపు నడిపిస్తుంది పేర్కొన్నారు. మూసి ప్రక్షాళన పేరిట ప్రస్తుతం మరో రాజకీయానికి కాంగ్రెస్ తెరలేపిందని పేర్కొన్నారు.



# రైతు సమస్యలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ సర్కార్

## బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు లావుడ్యా రాములు నాయక్



**జడ్చర్ల నవభూమి ప్రతినిధి :** బీఆర్ఎస్ సర్కార్ రైతుల కోసం చేపట్టిన పథకాలన్నింటినీ కాంగ్రెస్ ఒక్కొక్కటిగా రద్దు చేస్తుందని, రైతు భరోసా ఎత్తివేత కూడా ఇందులో భాగమేనని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు లావుడ్యా రాములు నాయక్ ఆరోపించారు. రైతు భరోసా ఎత్తివేతను నిరసిస్తూ ఆయన మాట్లాడారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు భీమా, చెరువుల ప్రక్షాళన లాంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందన్నారు. కానీ అధికారంలోకి వస్తూనే రైతు భరోసాను ఎత్తివేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా పథకాలను కూడా నీరుగారిచే ప్రయత్నం చేస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వం 420 హామీలు ఇచ్చిందని, ఇప్పటిదాకా ఒక్క హామీని కూడా నెరవేర్చలేకపోయిందని స్పష్టం చేశారు. అటు రైతులను మోసం చేస్తూ, ఇటు సామాన్య ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తూ ప్రభుత్వం అందరిని కష్టాల వైపు నడిపిస్తుంది పేర్కొన్నారు. మూసి ప్రక్షాళన పేరిట ప్రస్తుతం మరో రాజకీయానికి కాంగ్రెస్ తెరలేపిందని అన్నారు. ఎంతో కష్టపడి ఉద్యమాలు చేసి తెలంగాణ సాధించుకుందామని, తెలంగాణ ప్రజలకు కష్టం వస్తే భారాస చూస్తూ ఊరుకోదని అన్నారు. రైతు భరోసా తిరిగి పునరుద్ధరించేదాకా తమ పోరాటం కొనసాగుతుంద న్నారు. ప్రజా పోరాటాలు తమకు కొత్త కాదని, ప్రభుత్వం తలవంచి అనుకున్న లక్ష్యాలను ప్రజల కోసం సాధిస్తామని ఈ సందర్భంగా రాములు నాయక్ పేర్కొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నూతన కమిటి ఎన్నిక



**రాయపర్తి-నవభూమి:** రాయపర్తి మండల కేంద్రంలోని అంగడి (సంత) ఆవరణలో తెలంగాణ రాష్ట్ర సాధనకోసం అహర్నిశలు కృషి చేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన వివిధ గ్రామాలకు చెందిన ఉద్యమకారులంతా ఏకమై తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఏర్పాటు చేసి ఆదివారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతన కమిటి ఎన్నికకు పరిశీలకులుగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి.రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరి సమ్మరావు.జిల్లా అధ్యక్షులు నందగిరి రంజిత్ కుమార్ పాల్గొని నూతన కమిటీని ప్రకటించారు అధ్యక్షులుగా: ఎనగందుల శ్యాంసుందర్.ఉపాధ్యక్షులుగా హపావత్ పంతులు నాయక్. ఎండి గుంషావలి.ప్రధాన కార్యదర్శిగా నాగండ్ల భాస్కర్. ఊడుగుల వెంకన్న. కోశాధికారిగా చిలుముళ్ళ యాకయ్యను ముఖ్య సలహాదారులు రామ్మోహన్ చారి ,డాక్టర్ ఎండి నయం. ప్రచార కార్యదర్శి మందయాకుబ్ రెడ్డి .కార్యవర్గ సభ్యులు నంద్యాల కొమురయ్య ,నారాయణ ,హరిప్రసాద్ ,యాదగిరి ,లక్ష్మణ్ నాయక్ ,శ్రీనివాస్ రెడ్డి ,స్వామి ,శ్యామ్, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా తెలిపారు నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**రాజాపూర్ నవభూమి ప్రతినిధి :** రాజాపూర్ మండలం ఖానాపూర్ గ్రానికి చెందిన పూజారి కుడుములు రాములు (46) ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది.మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముస్తాఫా, శేఖర్, రామలింగం, వెంకటయ్య, నర్సిములు, రమేష్, అంజయ్య, యాదయ్య, అంజి, రాజు గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన నాయకులు పాల్గొన్నారు



## సమావేశాలు నిర్వహించి సమస్యలు

# పరిష్కరించాలి-సీఐటీయూ

**రామకృష్ణాపూర్ అక్టోబర్ 20 నవభూమి)** సింగరేణిలో గుర్తింపు సంఘం గా గెలిచిన ఏఐటీయూసీ ఏరియా స్థాయిలో ప్రతినెల సమావేశాలు నిర్వహిస్తామని చెప్పి నిర్వహించడంలో విఫలం అయ్యారని సీఐటీయూ నాయకులు ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐటీయూ బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకట స్వామి కార్యదర్శి అల్లి రాజేందర్ మాట్లాడారు. యాజమాన్యం సింగరేణి లో ఎన్నికలు నిర్వహించి పది నెలలు అవుతున్న ఎఐటియుసి గుర్తింపు సంఘం సమావేశం నిర్వహించలేదని సమావేశాల కొరకు ఎలాంటి ప్రయత్నాలు చేయకపోవడం సరైనది కాదని సమావేశాలు నిర్వహించి ఏరియా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు స్ట్రక్చర్ సమావేశాల వేదికగా యాజమాన్యంతో విధానపరమైన దీర్ఘ కాలిక అగ్రిమెంట్లు చేసుకోవాలని లేదంటే కార్మికుల నుండి వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.స్థానిక ఏరియా ఆసుపత్రిలో పీడియాట్రిషన్ను నియమించాలని గర్భిణీ స్త్రీలు స్కానింగ్ కొరకు ప్రతినెల మంచిర్యాలకు వెల్తున్నందున ఏరియా ఆసుపత్రిలో




స్కానింగ్ మిషన్ ఏర్పాటుచేసి టెక్నీషియన్ను నియమించాలని డిమాండ్ చేశారు.అలాగే కెకె1 డిస్పెన్సరీలో పూర్తిస్థాయిలో వైద్య సేవలు పెంచి జ్వరాలకు రక్త పరీక్షలను నిర్వహించే విధంగా సిబ్బందిని నియమించాలని, ఆసుపత్రిని అప్ గ్రేడ్ చేయాలని, కాసిపేట గనులకు వెళ్లే రోడ్డు మార్గాల వెంబడి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు.కార్మికులుకు చలి కాలంకి ముందుగానే గరం కోట్లు ఇవ్వాలని కోరారు.యాక్టింగ్ ప్రమోషన్లు సెప్టెంబర్లో ఇవ్వాల్సి ఉండంగా ఆలస్యం అవుతున్నాయని దీనివల్ల ప్రమోషన్ పొందే వారు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉన్నదని అన్నారు.అలాగే ఏరియా ఆసుపత్రి నుండి కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫరల్ చేసినప్పుడు గని మేనేజర్ సంతకం లేకుండా ఆన్లైన్ విధానంతో రిఫరల్ చేయాలని, సహజ మరణాలకు గురవుతున్న గని కార్మికుల కుటుంబాలకు ఆర్థికంగా లబ్ధి జరిగేలా ఒక పాలసీని రూపొందించాలనే దీర్ఘకాలిక సమస్యల పట్ల గెలిచిన సంఘం దృష్టి పెట్టి యాజమాన్యంతో స్ట్రక్చర్ సమావేశాల్లో చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నవీన్, ధనిశెట్టి సురేష్, లింగాల రమేష్,నాగరాజు, మనోజు,అభిలాష్,కిరణ్ లు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో కల్వకుర్తి వెనుకబాటుకు

# జైపాల్ యాదవ్ కారణం

◆ కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్

**కల్వకుర్తి,(ఆమనగల్),అక్టోబర్ 20,నవభూమి న్యూస్):**-కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి లో వెనుకబడి పోవడానికి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కారణమని కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ అన్నారు,రాష్ట్ర రాజధానికి కూత వేట దూరంలో ఉన్న దశబ్దాల కాలంగా కల్వకుర్తి నేటికి ఆశించినంత అభివృద్ధి సాధించలేకపోయిందని, దానికి కారణం మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన జైపాల్ యాదవ్ అహంకారం,అభివృద్ధిపై చిత్తశుద్ధి లేకపోవడమేనని ఘాటుగా విమర్శించారు. కల్వకుర్తి అభివృద్దే ప్రధాన ధ్యేయంగా పని చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పై,జైపాల్ యాదవ్ అక్కసుతోనే ఉద్దేశపూర్వక విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.జైపాల్ యాదవ్ కు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పిన ఆయన ప్రవర్తన తీరు మరకపోవడం శోచనీయమన్నారు,విజయ్ రాథోడ్ ఆదివారం మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో మీరు ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో కె.ఎల్.ఐ ప్రాజెక్టు పూర్తి అయ్యిందా 2018 సంవత్సరం వరకు పూర్తి కావాల్సింది ఎందుకు పూర్తి చేయలేకపోయారు.కనీసం వెల్దండ మండలంలోని చెర్కూర్ శివారులో 300 మీటర్ల పొడవున కావాల్సిన కాలువ పనులు రైతులకు ఒప్పించిచేయించలేకపోయారు ఎమ్మెల్యే గా ఉండి ఇదేనా మీ అభివృద్ధి.మొన్న కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎమ్మెల్యే గా గెలిచిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిగెలిచిన 9 నెలలకే కె.ఎల్.ఐ కాలువలో నీళ్లు తీసుకొచ్చారు.అమనగల్లు లో 2018 సంవత్సరం లో మాజి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేరిందా మీరు 5 సంవత్సరాలు ఎమ్మెల్యే గా ఉండి మీరు ఏం పనిచేశారు.అమనగల్లు లో 100 పడకల ఆసుపత్రి అన్నారు.పాలిటెక్నిక్ కళాశాల అన్నారు.ఏమైంది మొన్న మా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిగెలిచిన తర్వాత పనులు ప్రారంభించారు. మీషన్ ప్రగతిలో అమనగల్లు సురసముద్రాన్ని మినీ ట్యాంక్ బండ్ నిర్మాణము ఏమైంది ఎందుకు పూర్తి కాలేదు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఒక్కటైన పూర్తి చేసిర్రా. ఎంత సేపు సీఎం కేసీఆర్ దగ్గరికి పోయి లేటర్ ఇచ్చుకుంటే పోయారు.కనీసం కె.ఎల్.ఐ ప్రాజెక్టు లో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించలేదు మీరు ఇప్పుడు మా ఎమ్మెల్యే కసిరెడ్డి వచ్చి రైతులకు 17 కోట్ల రూపాయలు నష్టపరిహారం ఇప్పించారు. డీ82 కాలువ 2018 లో పూర్తి కావాల్సింది అప్పుడు మా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిచేసిన పనులే ఇప్పటికి కొనసాగుతున్నాయి.అస్సలు మీరు పట్టించుకోలేదు.చేరుకురూ శివారులో కేవలం 300 మీటర్ల కాలువ పని చేయించలేపోయారు. పని చేసి ఉంటే ఇప్పటికి నీళ్లు వచ్చేటివి మొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి గెలవగానే జూన్ 15 వ.తేదీన పనులు ప్రారంభించారు.అప్పుడే ఇక్కడ నీళ్లు వస్తున్నాయి.ఇదేనా మీ అభివృద్ధి జీవో పేపర్లు చూపిస్తారు ఒక్క జీవో అయిన అయిందా. అమనగల్లు లో కనిసం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభించలేకపోయారు.4 రోజుల క్రితం ఎమ్మెల్యే కసిరెడ్డి గారు కల్వకుర్తి అభివృద్ధి కి 204 కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చారు అనే విషయం గుర్తు చేశారు.మీరు అభివృద్ధి చేయలేదనే మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు మీకు గుణపాఠం చెప్పారు,అభివృద్దే ధ్యేయంగా పనిచేసే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఎమ్మెల్యే గా గెలిపించి పట్టం కట్టారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్ యూత్ కాంగ్రెస్ మేడిగడ్డ అధ్యక్షుడు రాజ్ కుమార్.రమేష్ నాయక్.రాములు.నరేష్ నాయక్.పాల్గొన్నారు

